# ✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 18 | ఎడిటర్ : **వై. కనకరాజు** | 2008 మే 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


**✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




# సర్వాధిపతి 2

*(ముందు భాగం ఏప్రిల్ 1-15లో కలదు)*

ధనం, బంగారం, బలులు మొదలగునవి అని తలంచామా మన ఆలోచనలు తప్పని గ్రహించాలి. అవన్నియు దేవుడు మనపై ప్రేమతో మన కొనం చేశారని తెలుసుకోవాలి. స్వతంత్రులంగా చేయబడ్డాము. దేవుడు స్వతంత్రుడు కాబట్టి ఆయన పిల్లలంగా భూమిపై జన్మించిన మనం ఆయనలా స్వతంత్రులమేనని బైబిలు చెప్పుట మనకి ఎంతో ఆదరణ కల్గిస్తుంది. అందువల్లే మనం ప్రతీజీవిని శాసించగలుగుతున్నాం. మనిష్టప్రకారం కట్టడిలో ఉంచగల్గుతున్నాం. అవేవీ మనల్ని ఒక కట్టడలో ఉంచలేవు.దైవస్వరూపంతో స్వతంత్రులంగా చేయబడిన మానవులు పాపం చేసిన కారణాన దైవకుమారులైన యేసు భూమిపై మనవలే శరీరధారి కావల్సివచ్చింది. తన పరిశుద్ధ రక్తంతో మన పాపాల్ని కడిగివేయుటకు తద్వారా మనల్ని తండ్రియైన దేవుని చెంతకు చేర్చుటకు ఆయన కేవలం మన హృదయాల్ని మాత్రమే అడిగారు. ఆ పిలుపు విని తమ హృదయాల్ని ఆయనకిచ్చిన వారే నేడు లోకాన క్రైస్తవులుగా పిలవబడుతున్నారు. అందులో భయంకరమైన జీవితాలు గడిపినివారు. దొంగలు, చెడుసావాసాలున్నవారు, మరనేకరకాల నేరప్రవృత్తి గలవారున్నారు.వారి హృదయాలు క్రీస్తుకిచ్చినది మొదలు తమ బ్రతుకులు బాగుపడి లోకంలో క్రీస్తుకు సాక్షులుగా ప్రతి ప్రాంతంలోను మంచిగా జీవిసన్తా కన్పడుతుంటారు. వారివారి బ్రతుకులను లోకంలో చెడునుండి మంచికి మారుస్తూ శాంతియుతంగా వారు జీవించునట్లు చేస్తున్న యేసుక్రీస్తు మానవ హృదయాలకును సర్వాధికారేయని సుళువుగా తెల్సుకోవచ్చు. క్రీస్తు మనసుల్ని మారుస్తూ మనుషులను మంచిగా జీవింపజేస్తున్నారనుట లోకవిదితమే. ఆయన మతం మారమని ఎవరికిని పిలుపివ్వలేదు. ఎవర్నీ చిన్నవారని, పనికి మాలిన వారని ద్వేషించలేదు. అందరూ సర్వాధిపతియైన దేవుని పిల్లలేయని తెలిపారు. ఆ విధంగా అందరు ఘనులే, గొప్పవారే, సర్వోన్నతుని పిల్లలేయని చాటించి అందరియెడల సమానత్వం చూపారు. తమ పొరుగువారిని మనల్ని మనం ప్రేమించుకున్నట్లు ప్రేమించాలన్నారు. మానవులందరూ దేవుని సంకల్పం ప్రకారం ఆయన చిత్తానుసారం జన్మించిన వారని తెలిపారు. మానవులను గూర్చి ఇంత గొప్పగా చెప్పిన వారు ఎందరున్నారు? ఎక్కడున్నారు? ఆలోచించాలి! మానవులెలా జీవస్తే లోకం శాంతియుతంగా ఉంటుందో కూడా యేసుక్రీస్తు చెప్పారు. చెప్పినవిధంగానే మన ప్రభువైన యేసుక్రీస్తు తన జీవనంలో చూపి అనేకులకు ఆశ్చర్యం కలిగించారని బైబిలు చెప్తుంది. స్నేహాన్ని గూర్చియు ఆయన చెప్పినట్లు ఎవరూ చెప్పియుండలేదని ప్రభువు పలికన మాటగా బైబిలునందున్న ఈ లేఖనమే సాక్ష్యం. అదేంటో ఒక సారి చదవండి.

**✶ తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టు వానికంటే ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు.**

ఇన్ని రకాల దైవ చిత్తానుసారమైన బోధల్ని ప్రజలకు విన్పింపజేసిన యేసుక్రీస్తు నాటి నుండి నేటి వరకు మరేనాటివరకైనా మానవ హృదయాలకు మారు మనస్సు దయచేస్తూ మంచివైపు మరలిసన్తా ఆత్మానందాన్ని ప్రసాదిస్తున్నారు, ప్రసాదిస్తూనే ఉంటారనుట క్రైస్తవులకు ఆనందాన్నిస్తుంది. ఆయనను నమ్మినవారికి శాంతి సమాధానాలను ఇస్తూనే ఉంటారు. ఇటువంటివెన్నో కారణాల వలన క్రైస్తవులందరూ ప్రభువైన యేసుక్రీస్తుని సర్వాధిపతియని నమ్ముట వలన ఆయనిచ్చిన ఆజ్ఞప్రకారం సర్వలోకానికి ఆ సర్వాధిపతిని ప్రకటిస్తుంటారు.

**✶ వర్తమాన భూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక వేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము.**


**క్రైస్తవనాడు పేపరు ఏజెన్సీకొరకు సంప్రదించండి. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఏజెన్సీ ఇవ్వబడుతుంది**

**మీ పరిసర ప్రాంత వార్తలు తెలియజేయ అవకాశమిస్తున్నాం సద్వినియోగం చేసుకోండి**

**మీరే రిపోర్టర్లు!**


**క్రైస్తవనాడుకు ఆంధ్రాఅంతటినుండి చందాలు పంపుతూ ప్రోత్సహిస్తున్నపాఠకులకు కృతజ్ఞతలు**


# కోస్తా జిల్లాల్లో నౌకాశ్రయాలు!



కోస్తా జిల్లాలన్నింటిలోనూ పెద్ద నౌకాశ్రయాలు ఏర్పాటుచేస్తామని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రకటించారు. రెండు మూడేళ్లలో వీటిని పూర్తిచేయడం ద్వారా రాష్ట్రం ప్రపంచ వర్తక వాణిజ్య కేంద్రంగా తయారవుతుందని ఆయన చెప్పారు. దీనితో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కృష్ణా జిల్లా బందరు పోర్టుపనులు, కృష్ణా విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో బందరుకు వరాలు ప్రకటించడంతో పాటు, కోస్తా జిల్లాల అభివృద్ధిపై రాజశేఖరరెడ్డి మాట్లాడారు.

# విశాఖలో మహానాడు లేనట్టే?



మే 27,28,29 తేదీల్లో మహావిశాఖ నగరంలో భారీ ఎత్తున మహానాడు నిర్వహించాలని టెలి కాన్ఫరెన్స్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఈ విషయం తెలిపారు. దీనితో విశాఖలో మహానాడు కోసం తెలుగుదేశం నాయకులు సన్నాహాలు ప్రారంభించారు. విశాఖలో ఇప్పటివరకు రెండుసార్లు మహానాడు జరిగింది. 2003లో బాబు ముఖ్యమంత్రిగా వుండగా విశాఖ పోర్టుస్టేడియంలో మహానాడు జరిగిన సంగతి విదితమే. చంద్రబాబు మీకోసం యాత్ర మే 25 నాటికి విశాఖ చేరుకుంటుంది. కాగా ఉప ఎన్నికలు ప్రకటించిన నేపథ్యంలో విశాఖలో మహానాడు ఉండకపోవచ్చని ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# ‘చిరు’ దృష్టి వామపక్షాల వైపు!

## సయోధ్య కోసం ‘మిత్రా’యత్నాలు



హైదరాబాద్: త్వరలో ఏర్పడనున్న చిరుపార్టీ వామపక్షాలతో పొత్తుకు యత్నిస్తున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ మేరకు ‘చిరు’కు సన్నిహితుడైన మిత్రా రాయబారం నెరపినట్లు తెలుస్తోంది. టిడిపితో పొత్తు విషయంపై నిర్ణయం తీసుకోవడానికి సిపిఎం కొన్ని గంటలలో సమావేశం కానుండగా ఈ సంఘటన జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉప ఎన్నికల్లో టిడిపితో సిపిఎం కలవకుండా నిరోధించేటందుకు మిత్రా ‘చిరు’ సందేశాన్ని రాఘవులకు అందించినట్లు భావిస్తున్నారు.

రాఘవులతో చర్చించిన అనంతరం మిత్రా సిపిఐ నారాయణతో ఫోన్‌లో ఈ విషయమై చర్చించినట్లు, పొత్తుకోసం మాట్లాడినట్లు తెలుస్తోంది. నారాయణ కూడా ఈ విషయం ధృవీకరించారు.


**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**VISAKHAPATNAM**

*Affiliated to Senate of Serampore College (SSC)*

Offers Theological Education under *Vision Natives* ministry and trains Godly leaders to serve their nationals. Medium of study is English. Courses begin on June, 2008. Dedicated men and women above 18 years and qualified with pass in 10 +2 or its equivalent can apply.

**COURSES OFFERED**

| | | |
|---|---|---|
| బ్యాచులర్ ఆఫ్ థియాలజీ (బి.టిహెచ్.) Bachelor of Theology (B.TH) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 4 సంవత రాలు 4 Years |
| గ్రాడ్యుయేట్ ఇన్ థియాలజీ (జి.టిహెచ్.) Graduate in Theology (G.TH) | యమ్‌సిటి డిగ్రీ MCT Degree | 4 సంవత రాలు 4 Years |
| సర్టిఫికేట్ ఇన్ థియాలజీ (సి.టిహెచ్.) Certificate in Theology (C.TH) | యమ్‌సిటి డిప్లొమా MCT Diploma | 3 సంవత రాలు 4 Years |
| ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ డివైనిటి (బి.డి.) Integrated Bachelor of Divinity (B.D.) | సిరంపూర్ డిగ్రీ SSC Degree | 5 సంవత రాలు 4 Years |

For Application & Prospectus send Rs. 75/- M.O or Demand Draft to:

The Director, Master's College of Theology, 5 - 7 Kommadi Road, Madhurawada, Visakhapatnam - 530 041, Andhra Pradesh, South India, Phone : 0891-2739803 & 2526342. e - mail: mctvizag@sify.com.


**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

## తన, మన, తేడాలేని 'అందరివాడు'

# కంచర్ల అచ్యుతరావు

*✶ ఎవడైన దేవభక్తుడై యుండి ఆయన చిత్తముచొప్పున జరిగించినయెడల ఆయన వాని మనవి ఆలకించును.*




**కంచర్ల అచ్యుతరావు**
(సేవాసంస్థ ఫౌండర్)

*ఆరిలోవ మే 2:* విశాఖపట్నం ఆరిలోవకు చెందిన కంచర్ల అచ్యుతరావు కుల,మత,జాతి పట్టింపుల్లేని స్వచ్ఛంద సేవా సంస్థ సాయిరాం సేవాసమితి అధ్యక్షులు. బీదలకు సాయపడుటలో ఆనందించే మంచి మనసున్నవారని కంచర్ల అచ్యుతరావును గూర్చి సాక్ష్యం బలంగా విన్పడుతోంది. తన సంస్థ ద్వారా ఆయన చేస్తున్న, సేవలు




వారు చెప్తారు. ఆ పలుకరింపే తమకు ఎంతో ఊరటనిస్తుందని సంతోషంగా చెబుతారు. ఆవిధంగానే వారిని పరకరింపుకే పరిమితం చేయక వారున్న ప్రాంతానికెళ్ళి ఆదుకొనుటలో ఆయన ముందుటారని ఆరిలోవ ప్రాంతమంతా విన్పడుతోంది. ఏమతం,ఏకులం అని బేధాలు సంస్థకు లేవు. ఆయన 'అందరివాడు'. ఆరిలోవలో అందరికీ కావలసినవారైపోయారు. సేవలో స్వార్ధం, స్వప్రయోజనం కన్పడదని ఆయన్నెరిగిన అనేకులు చెప్తుంటారు. ఈ మధ్యే క్రైస్తవులకు ఆదరణగా నేనున్నానని భరోసా ఇస్తూ వివాహం జరిపించారు. వివాహపు ఖర్చులు "ఆదినుండి అంతం వరకు సమస్తం" కంచర్ల అచ్యుతరావు వితరణేయని తెలుస్తోంది. వివాహాన్ని జరిపిన పాస్టర్లు అన్ని విధాలా కంచర్ల అచ్యుతరావు స్థాపించిన సేవా సంస్థవల్ల లబ్దిపొందినా... తమ సంస్థ యొక్క బేనరుతో ఫోటో తీసుకొనుటకు అభ్యంతరం వ్యక్తపరిచారని తెలుస్తోంది. ఇది చాలా బాధాకరం, క్రైస్తవులు ఇలా చేసిండకూడదని భావిస్తున్నారు. మరికొందరు విజ్ఞత గల క్రైస్తవులైతే వివాహాన్ని జరిపించిన కాపర్లకు బైబిలునందు, యేసుక్రీస్తు బోధలయందు అవగాహన లేకపోయుండచ్చని భావించారు. ఎందుకంటే క్రైస్తవేతరులైన కంచర్ల అచ్యుతరావు సహకారం మాత్రం "సంపూర్ణంగా" (చెబితే ఆశ్చర్యపోతారు) కావాలి గాని వారి సంస్థబేనరుతో ఫోటో తీసుకొనుటను కాపరి ఇస్సాకు విజయకుమార్ తదితరులు అభ్యంతర పరచుట ఎంతకరకు సబబని ప్రశ్నిస్తున్నారు. వివాహం కంచర్ల అచ్యుతరావు "సంపూర్ణ సహకారంతో" తన సంస్థ ద్వారా జరిపితే ఆ కాపర్లేమో ఆ విషయాన్ని అక్కడున్న వేరొకరికి ఆపాదించబోయారట. ఇది గొప్ప చోద్యమనిపించిందని అక్కడున్న వారందెరో ఆశ్చర్యపోయారని తెలుస్తోంది. తన సేవలద్వారా క్రైస్తవుల సేవాభారాన్ని తెలియజేసిన వారిలో ఒకరైన'మధర్ థెరీసా' విగ్రహా విష్కరణకు నేడు ఆయన శంకుస్థాపన చేసారు. ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందే ఉచిత మంచినీటి సరఫరాను ప్రారంభించారు. అసలే ఏండాకాలం....ఆపై నీటి ఎద్దడి.... 'వాటర్‌ట్యాంకర్' ద్వారా ఉచిత మంచి నీటి సరఫరాను ప్రారంభించి నీటి ఎద్దడి నివారణలోనూ తన వంతు పాత్ర తాను నిర్వర్తిస్తానని చెప్పక నేచెప్పారు. ఆరిలోవ ప్రాంత మందే వేరొక కాపరికి ప్రార్ధనామందిరం నిర్మించుటకు సంకల్పించారు. వారితో ఆయన మాట్లాడుతూ... క్రైస్తవులతో తనకు మొదటినుండీ ఉన్న అనుబంధమే తననీవిధంగా పురి గొల్పుతుందని చెప్పారు. మొన్నజరిగిన వివాహవిషయం 'కొంతబాధకల్గించినా అక్కరగలవారికి మీకందరికీ ఉపయోగ పడేలాగ చర్చిని నిర్మించి ఇవ్వాలన్పించే విధంగా చేసిందని చెప్పారు. ఇంతటి మంచి మనసున్న కంచర్ల అచ్యుతరావు తన సంస్థ ద్వారా సేవలు నిరంత రాయంగా జరుపుటకు ప్రార్ధించాల్సిన అవుసరత ఆరిలోవ ప్రాంత క్రైస్తవులకే గాక ఆంధ్రా అంతటా గల క్రైస్తవులందరికి ఉందని భావిస్తున్నామని భక్తిపరులైన నిజ క్రైస్తవులెందరో క్రైస్తవనాడు కు సాక్ష్యమిచ్చారు. క్రైస్తవనాడులో ప్రచురిస్తే ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల వారికి కంచర్ల అచ్యుతరావు సేవలు తెలుస్తాయిన అందువల్ల అందరూ కంచర్ల అచ్చుతరావు, వారి కుటుంబం మరియు వారి సంస్థను గూర్చి ప్రార్ధిస్తారని వారు భావించారు. నిజమేకదా! కొర్నేలీ అనే భక్తుడు అన్యుడైనా దేవుని యందలి భయభక్తులతో చేసిన ధర్మకార్యాలు దేవుని సముఖానికి చేరాయని బైబిలు సాక్ష్యమిస్తుంది. రండి! మనందరం కూడి ప్రార్ధిద్దాం!! ప్రజా "వెల్ఫేర్" ఎల్లపుడు కాంక్షించే కంచర్ల అచ్యుతరావు లాంటి వారిని ఆంధ్రా అంతటా మరనేకులను ప్రభువులేపునట్లు ప్రార్థిద్దాం. మనవాళ్ళకు మనవాళ్ళే సహకరించునట్లును మనవాళ్ళు మరింత బలోపేతం అగునట్లు ప్రార్థిద్దాం.


ఉచిత మంచినీటి సరఫరా ప్రారంభించునప్పుడు.....

**తమ తరము వారికి సేవ చేయువారిని గూర్చి మరెందరో ఎరుగునట్లు ప్రచురించుటయే క్రైస్తవనాడు మొదట్నుండి అనుసరిస్తున్న విధానం. మా కొరకు ప్రార్ధించండి**

## NAME OF GOD 2

| Name of God | Meaning | Reference | Significane |
|---|---|---|---|
| El Roi | God Who sees | Genesis 16:13 | God oversees all of creation and the affairs of people. |
| El Shaddai | God Almighty | Genesis 17:1<br>Psalm 91:1 | God is all - powerful |
| Yahweh Yireh | The Lord Will Provide | Genesis 22:14 | God will provide our real needs |

## WOMEN IN JESUS' FAMILY TREE /Genesis 38

Tamar..............................Canaanite.........................Genesis 38:1-30
Rahab.............................Canaanite.........................Joshuva 6:22-25
Ruth................................Moabite..............................Ruth 4:13-22
Bathsheba.....................Israelite..............................2 Samuel 12:24-25

## SATAN'S PLAN /Genesis 3:1-13

Doubt................ Makes you question God's Word and his goodness
Discouragement.... Makes you look at your problems rather than at God
Diversion........... makes the wrong things seem attractive so that you will want them more than the right things
Defeat............. Makes you feel like a failure so that you don't even try
Delay.............. Makes you put off doing something so that it never gets done


బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు

*✶ ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు.*


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. క్రైస్తవనాడుకు సహకరించాలనుకుంటున్న వారెవరైనా క్రైస్తవనాడుపేరుతో ఉన్న అకౌంటుకు నగదు జమచేయవచ్చు. మీరే ప్రాంతం వారైనా పర్వాలేదు. జమచేసి మాకు తెలిపితే తగు రశీరు పంపుతాం . ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు, అకౌంటు నెం : 631605 008664. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా



*Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 .*
*Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040



* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్ : 9346960601,9849134647
9393121588, 9866113513


**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

**గమనిక**
✶ గుర్తువున్న వచనాలు
పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :18 మే 1-15, 2008

☆ ☆ ☆

# ప్రక్కన పడిన సువార్త!

**✶ సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయినయెడల నాకు శ్రమ. ఇది నేనిష్టపడి చేసిన యెడల నాకు జీవము కలుగును.**

ప్రభువునందు ప్రియులకు,

సాధారణంగా మనలో వినబడేమాట సువార్తచేస్తుంటే ఇతరులు అడ్డుకున్నారని. ఇంతకూ సువార్త చేస్తున్నదెవరు? అడ్డుకుంటున్నదెవరు? ఆలోచించాలి. ఆంధ్రా అంతటా చిన్న వారిగా గుర్తించబడిన కాపర్లే సువార్తయందు ఆసక్తి కలిగి ఉంటారనేది బలంగా విన్పడుతోంది. సువార్తంటే క్రీస్తు జనన మరణ పున:రుత్థానాలను గూర్చి "ఇతరులకు" తెలియజేయుట.వీటిని గూర్చి తెలియజేసేవారున్నారా అంటే ఎక్కడో ఒకోసారి తారసపడ్తుంటారు. మరి నేడున్న క్రైస్తవనాయకుల్లో ఎందరో బహుధనవంతులే. వారికాసొమ్ము కేవలం క్రీస్తును నమ్మిన తర్వాత సమకూడిందే! తమ బ్రతుకుల్లో ముందటరోజుల్లో క్రీస్తుకు అనుకూలమైన వాటిని చేయుటవల్ల తన పని మరెక్కువ చేస్తారని క్రీస్తు వీరిని నమ్మి ఇచ్చిందే. ఇలాంటి సాక్ష్యాలు వారి నోటంటే మనం వింటుంటాం. నమ్మి ఇచ్చిన క్రీస్తుకు వీరు న్యాయం చేకూరుస్తున్నారంటారా? ఆలోచించాలి! వీరు వెళ్ళేది పాస్టర్ల ఫెలోషిప్పులకు, మరియు వీరికి తెలిసిన ఇంకొక ధనవంతులైన క్రైస్తవుల గృహాకూటములకు, చర్చిల ప్రారంభోత్సవాలకు, వీరి జీవితాల్లో కొంత సమయం వీరి కోసం వీరి పిల్లల కోసం. భవననిర్మాణాల విషయమై తిరుగుటకు మరికొంత సమయం. రాజకీయనాయకులతో మాటామంతీ జరుపుటకు ఇంకొంత సమయం. సంవత్సరానికి కనీసం ఒకసారైన విదేశీ ప్రయాణం. అదీ ఎండాకాలంలో. ఆంధ్రాలో ఎండవేడిమి ఎక్కువ మరి! ఆపై ఇంకేమైనా సమయం మిగిలుంటే క్రిస్మస్ ఆరాధనలు, ఈస్టర్ ఉపవాసాలు. ఇప్పుడు చెప్పండి ప్రియులారా! ఇవన్నీ నిజం కాదంటారా? అనేకులు మన నాయకులను గూర్చి అనుకుంటున్న మాటలే ఇవి. మన అధినాయకులైన యేసుక్రీస్తు కేవలం మూడున్నర సంవత్సరాల్లో చేసిన సువార్త నేడు లోకాన్ని కుదిపేయట్లేదూ? బాగా గ్రహించాలి. సమయమేలేని వీరు 'సువార్త' చేసేదెప్పుడు అని ప్రశ్నిస్తున్న సువార్తాభారం కలిగిన ఎందరికో వీరేం జవాబు చెప్తారు. ఇంకెప్పుడు చేస్తారు సువార్త. సువార్తకు అన్ని విధాలా సహకరించనవృసరం లేదా చెప్పండి. వీరికి సమయం లేకపోతే సువార్తికులకు, సువార్తను ప్రకటించేవారికి, ప్రచురించేవారికి సహకరించినా చాలు. తద్వారా సువార్త జరుగుటకు కారణమవుతారని ఎక్కువ శాతం వారి అభిప్రాయం. ఆస్తులు తరిగిపోతాయనుకుంటే వీరిమాటల్లోనే అవి ఒకప్పుడు లేవని చెప్తారు. ఎప్పుడు మనం ఈ లోకాన్ని వీడిపోతామో తెలియదు. మనం సంపాదించిన ఆస్తి ఇక్కడే ఉండిపోతుంది. ఆత్మ అనంతలోకాలకు వెళ్తుందని చెప్తుంటాం. ఈ లోకం మనం నివాసం కాదని బోధిస్తున్నాం. ఈ లోకంపై మనలో అనేకులు తమకున్న అమితమైనప్రేమను చంపుకోలేకపోతున్నారు! అలాంటివారు పరలోకాన్ని గూర్చి బోధింప అర్హులు కారు! సువార్తను బలంగా చాటాలి. అది నిజమై నెరవేరాలంటే ప్రభువును ప్రేమించాలి. మనం ఈ లోకాన్ని వీడినప్పుడు ప్రభువు కొరకు మనం ప్రకటించినవి, ఆయన కోసం పడిన ప్రయాసలే జ్ఞాపకాలుగా మిగలాలి. క్రీస్తు పేరున సమకూడిన ధనంతో కూర్చుకొన్న ఆస్తులు ఎన్నటికిని సువార్తకు జ్ఞాపకాలు కాలేవు. మనం ఈ లోకాన్ని వీడిన క్షణమే ప్రభువుకు జవాబు చెప్పాల్సి ఉంటుందని, దేవున్ని మోసం చేయలేమని గుర్తెరగాలి. ఆ భయమే లేనివారు క్రైస్తవులెట్లగుదురు? అటువంటివారు ఈ లోకసంబంధులే సుమా! అవునోకాదో ఎవరికి వారే ఆలోచించుకోవాలి. మనం అనుక్షణం ఆలోచించేది పాటుపడేది ఎవరికోసం? ఆస్తులకోసమా? క్రీస్తుకోసమా? క్రీస్తుకోసమైతే ఆత్మలను ప్రభువు మార్గాన నడుపుట తప్పనిసరి. అలా నడపాలంటే సువార్త ముఖ్యం. సువార్త బలంగా జరిగి మన బోధఫలించాలంటే అందుకొరకు దేవుని ప్రార్థించాలి. ఈ రెండూ చేయని క్రైస్తవ్యం క్రైస్తవ్యమా? అనేక ప్రాంతాల్లో నేను విన్న మాటల్లో కొన్ని ఇక్కడ వ్రాయగల్గాను. ఆ మాటల్లో ఎంతో యధార్థత కన్పడింది. ఆ యధార్థతే నన్నీవిధంగా వ్రాయుటకు పురిగొల్పింది. ఇకపైనైనా ఆలాగున జీవించువారు ఆలోచించాలి. జీవితాల్లో మార్పు తెచ్చుకోవాలి. సువార్తను బలంగా ప్రకటించు, ప్రచురించు సాధనాలవ్వాలి. ప్రభువు తగు సహాయం దయచేయును గాక! ఆమెన్.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

మీ ఉత్తరప్రత్యుత్తరాలు పంపవలసిన చిరునామ...

## ఎడిటర్‌కు వ్రాయండి

Y.KANAKA RAJU
POST BOX - 1635, AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

**లోకోక్తి**

❁ తాముకోరుకున్నట్లు ఇతరులు ఉండకపోయినట్టైతే వాళ్ళకి కోపం వస్తుంది. ఎదుటివాళ్ళు వాళ్ల జీవితాలను ఎలా జీవించాలో ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలుస్తుంది. కాని తమ జీవితాలకి వచ్చేసరికి ఎవరికీ ఎటువంటి ఆలోచనా ఉండదు - *పాలోకోయిలో*

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**భూమిని గూర్చి**

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

**బైబిల్ × సైన్స్ 28**

**✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి.**

భూమి మీద కలుగు విపత్తులకు, భూకంపాలకు గల కారణం మనమేనని గత సంచికలలో లేఖనాల ద్వారా తెలుసుకున్నాం. యేసుక్రీస్తు కాలంలో మరియు యేసుక్రీస్తుకు పూర్వకాలంలో ప్రజలు తప్పులు చేస్తే వారికి తగిన దండన దేవుడు ఇచ్చారు. భూమిని గాని మిగులు ప్రకృతిని గాని నాశనం చేసినట్లు బైబిలునందు చాలా తక్కువ సార్లు చూస్తాం. మరి ఇప్పటికాలంలో అనేక సార్లు భూమి కంపించటం వరదలు రావటం విపత్తులు సంభవించటం జరుగుతుంది. ఎందుకు తరుచూ జరుగుతున్నాయని ఆలోచిస్తే......

మనం ఆలోచించే ప్రతి విషయం యొక్క సమాధానం బైబిల్ నందు దేవుడు పొందుపరిచాడు. దేవుడు ఉన్నవాడు కాబట్టి ఆయన ప్రతి విషయాన్ని ఆయాకాలాల్లో బైబిల్‌నందు వ్రాయించి ఈ కాలంలో వాటిని బట్టి మన అవసరతలను తీర్చారు. కాకపోతే మనకు వెతికి గ్రహించుకునే శక్తి ఉండాలి. ఆశక్తే ఉంటే ప్రతిదానికి సమాధానం మనకు బైబిల్లో కనబడుతుంది. యేసుక్రీస్తు వారు కూడా తన జీవితకాలంలో శిష్యులను "మీరు గ్రహించారా" అని ఎన్నో సార్లు అడిగినట్లు మనం బైబిలులో చూస్తాం. ఎందుకంటే ఏ విషయాన్నైనా చదివితే మనకు అర్థంకాదు. దానిని గ్రహించాలి. అప్పుడే మనకు ఎలాంటి విషయమైనా అర్థమౌతుంది. అందుకే యేసుక్రీస్తువారు వాళ్ళను ఆనాడు అలా అడిగారు. నాడు బైబిలు చదువుతున్న ఎందరినో బైబిల్ చదవటంవల్ల మంచి నిద్రవస్తుందని కొందరు, అసలు బైబిలు అర్థంకావటంలేదని మరికొందరు చెప్తుంటారు. బైబిలు అర్థం కాకపోవటానికి మన భాషలో వ్రాయబడలేదా అంటే మన భాషతో పాటు అన్ని భాషలలో బైబిల్ ముద్రించబడింది. అచ్చుయంత్రం కనుగొన్న తరువాత ముద్రించబడిన మొట్టమొదటి పుస్తకం బైబిల్. మరి మన వరకు వస్తే ఈ లోకంలో విద్యాభ్యాసంచేస్తున్నప్పుడు అవి అర్థం కాకపోతే మాత్రం ఒక్కొక్క సబ్జెట్టుకు ఒక్కొట్యూషన్ పెట్టుకుని రాత్రి పగలు చదువుకుని వాటిని గూర్చి దేవున్ని ప్రార్థనలో నామనసులో ఉంచమని నాకు గుర్తుంచుకునే జ్ఞానాన్ని దయజేయుమని అడుగుతారు. బైబిల్ దగ్గరకు వచ్చే సరికి అర్థం కావటంలేదని సుళువుగా తప్పించుకుంటారు. ఎందుకంటే దేవుని జ్ఞానమైన బైబిలు ఈ లోకంలో వారిని పెంచలేదని భావన. తన జ్ఞానం మనిషికి తోడైయుంటే ఈ లోకంలో గొప్పగా బ్రతుకుటయే కాక పరలోకరాజ్యానికి వారసులుగా చేస్తుందని దేవుడు చెప్పుచున్నారు. మరి ఆయన జ్ఞానాన్ని పొందుపరచిన బైబిల్ నుండి భూమిమీద తరచు నాశనానికి గల కారణాలేంటని చూస్తే......

**✶ జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును. అక్కడక్కడ కరవులును భూకంపములును కలుగును. ఇవ్వన్నియు వేదనలకు ప్రారంభం.**

పై లేఖనాన్ని చదివి గ్రహించినట్లతే జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యము యుద్దాలపేరిట ఎంతో ఘోరకళి సృష్టించటం మనం చరిత్రలలోను మరియు మన జీవితాలల్లో జరుగుట మనం చూస్తుంటాం. ఇప్పటికి లోకంలో రెండు ప్రపంచయుద్దాలు జరిగాయి. రెండు ప్రపంచయుద్దాలలో ఎన్నో ప్రాంతాలు, రాజ్యాలు, ఎంతో మంది జనులు నాశనమవుట మనకు తెలిసిన విషయమే. ఇదంతా జరగాటానికి కారణం భూమి కోసమే. మరి దేవుని పిల్లలుగా భూమిమీదకు వచ్చినవారు ఆ భూమికోసం చనిపోవటం దేవుడు చూస్తే ఎంత భాదపడతారో మనకు తెలుసా? తెలియదు కాబట్టే వాటి కోసం పోరాడుతున్నారు. అందుకే దేవుడు ఇవ్వన్నీ వేదనలకు ప్రారంభం అన్నారు. అలాగే కరువులు, భూకంపాలు రావటం జరుగుతున్నాయి. అవి కొద్దిరోజులు మాత్రమే మనకు భయంకల్గించిన తరువాత వాటిని మరిచిపోయి మన పనులలో మనం మునిగిపోతున్నాము.

వివరణ: వై.ఎల్.రవిరాజు

## మీకు తెలుసా?

❄ చంద్రుని దగ్గర నుండి వెన్నెల మనల్ని చేరడానికి 13 సెకన్లు మాత్రమే పడుతుంది.

❄ మన భూమి మీద సముద్రాలు ఆక్రమించుకున్న స్థలం ఎంతో తెలుసా.... 13,94,40,000 చ॥మై॥.

❄ నవంబర్ 4, 1957న "లైకా" అనే కుక్కతో స్పుత్నిక్ - 2 తొలి బుల్లి కృత్రిమ ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ ప్రయోగించింది.

## ✶ *నా (దేవుని) మాట 'అగ్ని' వంటిది కాదా*

వాక్యాన్ని శీఘ్రముగా వ్యాపింపజేయువారందరూ ఆశీర్వదింపబడుదురు. అగ్నివంటి వాక్యమే మనసుల్లోనున్న కల్మషాన్ని కాల్చివేసి శుద్ధిచేయును. దేవుడు (వాక్యము) అంతరంగములను సరిచేయును. అపుడు శరీరకార్యాలు వాటంతట అవే నిర్వీర్యమవును. మన జీవనం క్రీస్తులో పుటము వేయబడినదై లోకానికి తేటగా అగుడును. మన బ్రతుకుల్లో, కుటుంబాల్లో ఏవి ఎంతున్ననూ "వాక్యం లేకపోతే" అవన్నియు ఎందుకును కొరగావు. భౌతికంగా మనకున్నవన్నీ దేవుని దృష్టిలో సున్నా. ప్రియులారా! మీకు, మీ పిల్లలకు వాక్యావగాహన ఎంతుందో మీకై మీరు పరీక్షించుకోవాలి. ఎందుకంటే మనలో 'కార్యసిద్ధి' కలుగజేసేది దేవుని వాక్యమే. కాబట్టి వాక్యాన్ని ఎరుగుటయందు ఆసక్తి కలిగి దేవునిచే ఆశీర్వదించబడదాం.

-ఎడిటర్

చందాలు పంపే సమయం ఇప్పుడే.పంపి క్రైస్తవనాడును బలపర్చండి.

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

**మరనాత వేసవి వేద పాఠశాల**
**విశాఖపట్నం**



మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

10 కోట్లమందికి పైగా ఉన్న తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది.

యేసుక్రీస్తు సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్ధాలకు పైగా మరనాత వేద పాఠశాల యౌవ్వనస్థులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

దైవదాసులు గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో వేద పాఠశాల వారి విన్నూత్న శిక్షణా కార్యక్రమం.

**అర్హతలు** :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు మరియు తర్ఫీదు పొందని సంఘ పెద్దలు, సువార్తికులు, సేవకులు మరియు పరిచర్య యందు ఆశక్తిగల వారు

**భోజనము, వసతి :** ఉచితం, **భోధనా భాష :** తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి

ఆరువారములు వేదాంతశిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ మరియు వారికి అవసరమైన సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

శిక్షణ పొందనాసక్తి గలవారు సీట్లు పరిమితం గనుకవెంటనే సంప్రదించగలరు.

ఏప్రియల్ 14 న ప్రారంబించబడి మే 23 న ముగించబడును

సోమవారం నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు తరగతులకు హాజరైన పిమ్మట తమ సేవాక్షేత్రంలకు వెళ్ళవచ్చు




వివరములకు:
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, డోర్ నెం. 50-1-61/3, ఎ. ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం - 530013, సెల్ : 9848124651, ఫోన్ : 0891 - 2793296, 2504847

## ఐక్యతంటే సహోదరుని ద్వేషించడమా? -పాస్టర్ ఎం.ఎ.పాల్

# ప్రపంచ ప్రార్థన దినం

*✶ నా ప్రార్థన ధూపమువలెను నేను చేతులెత్తుట సాయంకాల నైవేద్యమువలెను నీ దృష్టికి అంగీకారములగును గాక.*



వేదికపై క్రైస్తవనాయకులు
ఇన్‌సెట్‌లో పాస్టర్ ఎం.ఎ.పాల్ (క్రైస్ట్ చర్చ్)

**గాజువాక, ఏప్రియల్ 21&26 :** విశాఖలో "ప్రపంచ ప్రార్థన దినం" 7ప్రాంతాల్లో ఘనంగా జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందు నిమిత్తమై మల్కాపురం గుడ్ షెపర్డ్ చర్చిలో విశాఖలో ప్రముఖ క్రైస్తవ నాయకులుగా పరిగణింపబడుతున్న వారెందరో కూడుకొన్నారు. ఏప్రియల్ 21న జరిగిన సమావేశంలో స్థానిక డాక్టరు బి.జగదీశ్ ప్రసాద్ పుట్టినరోజు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతు ఇందరు పెద్దల సమక్షంలో జరిగిన ఈ పుట్టిన రోజే తన మొదటి పుట్టినరోజని వినమ్రంగా చెప్పారు. ఏప్రియల్ 26న జరిగిన రెండవ సమావేశంలో పాస్టర్ ఎం.ఎ.పాల్ ప్రసంగిస్తూ....

ప్రార్థనకు ఎంతో శక్తి ఉందని గుర్తుచేసారు. ప్రార్థన వలన మనం ఏమైనా సాధించవచ్చని తెలిపారు. ఆఫ్రికా దేశంలో ఎయిడ్స్ తగ్గిపోవుటకు ముఖ్య కారణం ప్రార్థనేయని ఉద్ఘా టించారు. ప్రార్థనకున్న శక్తిని వివరించా లంటే మాటలుచాలవన్నారు. అపోస్తలుల కార్యములలో వ్రాయబడినట్లున్న ప్రార్థన వంటిది నాజీవిత కాలంలో చూస్తానో లేదో నాకే తెలియట్లే దని చెప్పారు. ఆనాడు అపోస్తలులు ఏక మనస్సుతో ప్రార్థించా రన్నారు.వారు సర్వాధి కారియైన దేవునికి ప్రార్థన చేసారు. ఐక్యత కల్గి చేసారు. అట్టి విధంగానే మనమంతా చేస్తే ప్రార్థన ద్వారా సాధించలేని కార్యముంటుందాయని ప్రశ్నించారు. ఐక్యతను గూర్చి మాట్లాడుతున్న నేను సహోదరుని ద్వేషిస్తే అది అవివేకము మరియు దేవుని దృష్టిలో సరికాదని హితవుపలికారు. అందరూ ఐక్యత కల్గి దేవుని మహిమ పర్చాలి. ఇలా ప్రార్థనాదినం జరుపుట ఇప్పటికి 3వ సారి. మొదట్లో కొందరే పాల్గొన్నారు. వారు, వీరని తేడాలు చూపా రు. నేటికి అందరూ ఏకమై జరుపుటకు ముందు కొచ్చారు. ఇది సంతోషించదగ్గ పరిణామం. అందరం ఏక మవుటవల్ల ఎవరికీ దూరాభారాలు లేకుండుటకై ఈసారి ఒకే సారి ఏడు ప్రాంతల్లో జరుపుటకు నిశ్చయించామని చెప్పారు. ప్రార్థనా దినం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 220 దేశాల్లో పాటించబడుతుందని తెలిపారు. ప్రతిచోట ఒకే సమయానికి ప్రారంభమై ఒకే సమయానికి ముగియునట్లు విశాఖలో ఏర్పాటు చేసామన్నారు. ఆనాడు మనమంతా కూడి ఐక్యతగా ప్రార్థించాలి. ప్రభువును ఘనపర్చా లన్నారు. ఇదొక అవకాశంగా భావించాల న్నారు. విశాఖ అంతా ప్రార్థనాశక్తి వలన వచ్చే మహిమతో నిండిపోవాలన్నారు.

సమాజానికి మన ఐక్యతను కనబర్చా లన్నారు. సమాజానికి మేలుకరంగా మన ప్రార్థన ఉందని వారు గుర్తించాలి. అందుకు మనందరం




విశాఖ క్రైస్తవనాయకులు

కృషిచేయాల్సి ఉందని గుర్తుచేసారు. మల్కాపురంలో ప్రార్థన జరిగే స్థలానికి కావల్సిన అన్ని ఏర్పాట్లు డాక్టరు బి.జగదీశ్ ప్రసాద్ చేసారు. అలా సహకరించే అవకాశం రావడం తనకెంతో తృప్తి నిచ్చిందని ఆయన సంతోషంగా ప్రకటించారు. మంచికార్యాలు ఎవరు తలపెట్టినా తను ముందుంటానని తెలియజేయుట ఆయనకు ప్రభువు నందున్న ప్రేమను కనబర్చు తుందని కూడిన కాపర్లు చెప్తున్నారు.

*✶ భక్తిహీనులు అర్పించు బలులు యెహోవాకు హేయములు యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము.*

## పరలోక రాజ్యము - పెండ్లి విందుచేసిన యొకరాజును పోలియున్నది.

**మత్త 22: 1 నుండి 14 ప్రభువైన క్రీస్తుయేసువారు చెప్పిన ఉపమానము**



**బ్రదర్ సామ్యూల్ జాన్**

*(గతసంచిక తరువాయి....)*

ఇశ్రాయేలు జనాంగము ఆవిందును అనగా దేవుని రాజ్యమును, క్రీస్తుయేసును తిరస్కరించారు. అందువల్ల రాజుగారు విందు సిద్ధముగా ఉన్నది, దాసులనుచూచి మీకు కనబడిన వారినందరిని పిలువమని సెలవిచ్చారు. ఆరీతిగా అన్యజనులైన మనలను అనగా లోకములో ఉండే అన్ని మనుష్య జనాంగములను, వారు మంచివారైనా చెడ్డవారైనా వారే జాతిప్రజలైనా ఏదేశ ప్రజలయినా అందరు విందుకు పిలువబడ్డారు. నీవును దేవుని రాజ్యమునకు పిలువబడ్డావని తెలుసుకొనవలసినదని నీకు మనవి చేయుచున్నాను. ప్రభువు ఈలాగు సెలవిచ్చారు

**నాయొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రము త్రోసివేయను యోహాను 3:7**

పెండ్లిశాల నిండిపోయింది రాజుగారు కూర్చున్నవారిని చూడవచ్చారు. అక్కడ పెండ్లి వస్త్రము ధరించుకొనని యొకనిచూచి స్నేహితుడా! పెండ్లి వస్త్రము లేక యిక్కడికి ఏలాగు వచ్చితివని అడుగగా అతడు మౌనమైయుండెను. అంతట రాజు వీని కాళ్ళు, చేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి అక్కడ ఏడ్చును పండ్లుకొరుకుటను ఉండునని పరిచారకులతో చెప్పెను.

అయ్యలారా! అది రాజుగారు సిద్ధపరచిన గొప్ప పెండ్లివిందు. విందుకు తీసుకొని రాబడినవారు ఏయోగ్యతగాని అర్హతగాని లేనివారు, గనక వచ్చినవారందరికి పెండ్లివస్త్రములు యివ్వబడినవి. పూర్వకాలంలో రాజులు పెండ్లివిందుకు వచ్చినవారికి పెండ్లి వస్త్రాలిచ్చే సంప్రదాయం ఉండేది. అయితే యిక్కడ ఒకవ్యక్తి రాజుగారు యిచ్చిన వస్త్రములను తిరస్కరించిలోనికి వచ్చినట్లు చూడగలం. రాజుగారు వానినిచూచి యిక్కడకు ఏలాగువచ్చితివని అడిగినప్పుడు వాడు ఏ జబాబు చెప్పలేకపోయాడు. అందువల్ల వాని కాళ్ళుచేతులు కట్టి కటిక చీకటిలోనికి త్రోసివేసిరి. అక్కడ ఏడ్పును పండ్లుకొరుటను ఉండునని చెప్పబడింది. అది పాతాళములోని నరకాగ్ని గుండముగా మనము గ్రహించాలి.

అయ్యలారా యిక్కడ రెండు గమ్యములు చూడగలము. ఒకటి పెండ్లివిందు లాంటి పరలోకరాజ్యము. రెండవది చీకటిశిక్ష్యా రాజ్యము. నరకాగ్ని గుండము ఏడ్పువేదనతో కూడిది పురుగుచావదు.అక్కడ అగ్ని ఆరని స్థలము (మార్కు 9:48)

(ఇంకావుంది)

**మీ ఉత్తరప్రత్యుత్తరాలు పంపవలసిన చిరునామ...**

**CHRISTAVANAADU**
POST BOX - **405**, WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

**క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ మణిహారం. తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక....**




**ప్రార్థించండి ! ప్రోత్సహించండి!! దైవ 'ఆశీర్వాదం' పొందండి!!!**

**✶ దేవుని అడుగనందున మీకేమియు దొరుకదు. మీరడిగినను "మీ భోగముల నిమిత్తం వినియోగించుటకై" "దురుద్దేశముతో" అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు.**

## సాంస్థాధిపతులు, సేవకులు, విశ్వాసులు ఎవరైనా సరే

# ప్రభువైన యేసుక్రీస్తును ప్రేమించుటిలాగేనా?

**ఆంధ్రా అంతటా ప్రముఖంగా కొందరిని గూర్చి వినబడేమాటలేఇవి!ఇంతకు మించి మీరు వినుంటే మాకు తెలపండి. అందరిమేలు కొరకు ప్రచురిస్తాం.**

**సంస్థాధిపతులు:** ▫ భోజనాలున్నాయి. ▫ ట్రావెల్ ఇస్తాం. ▫ అప్పులు తీరుస్తాం. ▫ చర్చిలుకడతాం ▫ పిల్లల్ని చదివిస్తాం ▫ ఆరోగ్యభద్రతనిస్తాం ▫ ఎన్నోవిధాల సాయపడతాం ▫ ముందుగా మాసంస్థలో సభ్యులై సభ్యత్వ రుసుము(?) చెల్లించండి.

**కాపర్లు:** ▫ భోజనాలున్నాయా ▫ ట్రావెల్ ఇస్తారా ▫ భవిష్యత్తులో వీరి వల్ల ఉపయోగముంటుందా ▫ ఎంతవరకు ఎవర్నివాడుకోవాలి ▫ విశ్వాసుల్లో ధనవంతుల్ని ఎలా బుజ్జగించాలి ▫ 'తమ' బ్రతుకుల్ని 'లోకంలో' ఎలా స్థిరపర్చుకోవాలి. ▫ దొంగ ఏడ్పులు బహుచక్కగా ఏడుస్తారు. ధనవంతుల్ని ఆ ఏడుపుతో పడగొట్టి తమ పబ్బం గడుపుకుంటారు.

**విశ్వాసులు:** ▫ మమ్మల్ని పట్టించుకోరు ▫ మీటింగులు తదితర విషయాల్లో మా అవుసరం వీరికుంటుంది. తరువాత మరి కనబడరు ▫ ఇదిగో ఇస్తాం అంటూ సంవత్సరాల తరబడి వారింట్ల చుట్టూ త్రిప్పుకుంటారు. ▫ మాచే మెంబరు షిప్పు కట్టిస్తారు. తరువాత మరి పలకరు ▫ వారి అవుసరానికి బస్సులు వేసి తీసుకెళ్తారు ▫ మా అవుసరానికి బస్సు టిక్కెట్టుకు కూడా చిల్లరివ్వరు. ▫ వారిని వారి కుటుంబస్థుల్ని తెగపొగిడించుకుంటారు. అందుకే మేము పనికొస్తాం.

***ప్రభువునందు ప్రియులకు!*** పైవిషయాలను ఆసాంతం చదివారనుకుంటాను. ఇంతకుమించిన మాటలు కూడా మీరు వినే ఉండొచ్చు. ఇటువంటి ఉద్దేశాలున్నవారు దేవుని ప్రేమించగలరా? ఆలోచించాలి! ఇట్టి వారిలో పాఠకులైన మీలో ఎవరైనా ఉంటే? సరిచేసుకోవాలి. ప్రభువును వేడాలి. ఆయన మన విజ్ఞాపన వినే దేవుడు. మన బ్రతుకిల్ని గొప్పగా మలిచి ఎందరికో సాక్ష్యంగా చూపే దేవుడు. అట్టి ధన్యత క్రైస్తవులమైన మనందరం పొందుటకు సుళువైన అవకాశం యేసుక్రీస్తు నామమే. బైబిలునందున్న లేఖనాలే. దేవునివైపు చూడండి. దైవకార్యాలయందు ఆసక్తికలిగి చేయండి. అవే మనకు మహిమ తెస్తాయి. ఒకరియందు ఒకరు లోకాశలతో బ్రతికితే ఆయాసమే. ఒకరిని గూర్చి మరొకరు దేవాసక్తితో జీవిస్తే మనకంటే ఘనులెవరుంటారు?! యేసు దేవునికి మాదిరి, పౌలు క్రీస్తుకు మాదిరి, మనం వారికి మాదిరిగా జీవించాలావద్దా? ఆలోచించండి! పౌలుకు మనం మాదిరి, మనం మన తదనంతర తరాలకు మాదిరి. అదే క్రైస్తవజీవన విధానం కావాలి. మన నినాదమదేకావాలి. అట్టి ధన్యతలోనే మనమున్నాం. అయితే కొందరు అట్టి ధన్యతను కానలేకున్నారనిపిస్తుంది. ప్రభువు వారికా సహాయం దయచేయును గాక! లోకాశలు అధోగతికి నిలయాలు. దైవాసక్తి మనల్ని దేవాలయంగా మారుస్తుంది. శరీరమనే దేవాలయాన్ని 'సాక్ష్యంగా' లోకానికి చూపుటకు దేవుడే మనయందు నివసించి సంచరిస్తాడు. ఇదెంత గొప్పధన్యతో కదా! దేవుడే మనయందుంటే మనకేమి కొదువ? అంతటా అన్నిటా సమృద్ధే-ఆమెన్

**✶ యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము. ఆయన "మార్గము" ననుసరించుము. భూమిని స్వతంత్రించుకొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును.**

## శుభాకాంక్షలు

2-5-2008 న

మా మిత్రులు సామ్యేల్ రాజు, హెప్సీబా దంపతుల ప్రథమ పుత్రుడు

**ఎం.విజయకుమార్** కు

జన్మదిన శుభాకాంక్షలు.

ప్రభువునందు **విజయ్‌కుమార్** మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి. ప్రభువుకోసం తన జీవితంలో అనేక కార్యాలు చేయాలని అభిలషిస్తున్నాం.



ఎం.విజయకుమార్

- క్రైస్తవనాడు
మేనేజ్‌మెంట్ & స్టాఫ్.

# చాకిరేవు

– ఎడిటర్

# ప్రార్ధనంటే విలువుందా?-1

### ✶ సహోదరులారా, మాకొరకు ప్రార్ధన చేయుడి.

### ✶ సిగ్గుపడక "రాజులయెదుట" "నీ శాసనములను" గూర్చి నేను మాటలాడెదను

ప్రభువు నందు ప్రియులకు!

ఇప్పటి దినాల్లో అనేకులు కేవలం తమతమ జీవితాలు 'లోకంలో' ఆనందంగా గడుపుటకు అవుసరమగు వాటి కొరకు ప్రార్ధిస్తున్నట్లు చూస్తుంటాం! ప్రార్ధన అందరూ చేయాల్సిందే. ప్రార్ధనను గూర్చి క్రైస్తవలోకంలో ఒక మాట తరచూ వినబడుతుంది. అదేమంటే.... ఒకరు ఇంకొరని తమకై ప్రార్ధించమని చెబితే దానికి అర్ధం ఏదో ఒక విధంగా సహాయం చేయాలనట! ప్రార్ధించమని అడుగుటంటే కేవలం సహాయం చేయమని అర్ధించుటేనట! అదే నిజమైతే అటువంటి ఉద్దేశం గలవారి ఆశను దేవుడు తీరుస్తాడా? సహాయం పొందుట కొరకు ప్రార్ధనను అడ్డుపెట్టుకోవచ్చా? ప్రార్ధించండి అంటే సహకరించండని పరోక్షంగా చెప్పుటేనని క్రైస్తవలోకంలో అత్యధికులు భావిస్తుంటారని వినికిడి. సహకారం కోసం ప్రార్ధనను అడ్డుపెట్టుకొన్నవారు ప్రార్ధనాశక్తిని ఎరుగనివారే! ప్రర్ధనంటే దేవునితో మాట్లాడుటని క్రైసవ పెద్దలెందరో చెప్తుంటారు. దేవునితో మాట్లాడు అవకాశం మనకు ప్రార్ధనిస్తే ఆ అవకాశాన్ని అశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వాటిని అడుగులకు వాడుకోవచ్చా! ఒక వేళ అడిగారనుకోండి వాటిని దేవుడిస్తే వాటిని అనుభవించులకు మన శరీరారోగ్యం ఆగుండాలి కదా? అప్పటివరకు జీవించి ఉండాలి కకదా?? లోకానికి సంబంధించినవి మనం చేసుకొన్నవి. వాటిని మనం సంపాదించిన ధనంతో కూర్చుకోవచ్చు. వాటికంటే మంచివాటిని కొనుక్కోవచ్చు. కాని శరీరానికి సంబంధించిన ఆరోగ్యాన్ని, కుటుంబ సంక్షేమాన్ని ఎవరిస్తారు? దేవుడేకదా. శరీరానికి సంబంధించి ఎమొచ్చినా ధనంతో బాగుచేసుకోగలమనకొనుట కేవలం అపోహ మాత్రమే. అలాగైతే ఈ లోకంలో ధనవంతులెవరూ అనారోగ్యంతో ఉండరు, చావుకులోనవరు. కాబట్టి మనవలన కాని వాటిని అనగా మానవులకు అసాధ్యమైన వాటికొరకు దేవుని వేడాలి. అతి స్వల్ప విషయాలకొరకు ఎదుటి వారిని ప్రార్ధించమని అడుగుతూ వారికి లోకువకారాదు. అత్యున్నతమైన దేవునితో మాట్లాడునప్పుడు మనం కోరేది ఉన్నతంగానే ఉండాలని గుర్తుంచుకొనుట అవశ్యం. ఉదాహరణగా వీధికాలువకు గట్టుకట్టించమని మనతో ముఖాముఖిగా మాట్లాడుటకు అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిని అడుగుతామా? అడగలేముకదా. వీధికాలువలను గూర్చి వార్డు మెంబర్లను అడగాలి. అలాగే పనినిబట్టి మనమడిగే నాయకుల స్థాయి మారుతుంది. ఇప్పుడైనా ఆలోచించండి! అందిరికి అధికారి, పరిపాలకుడైన ప్రభువును అడిగేది ఎట్టి విధమైనదిగా ఉండాలో. మాకొరకు ప్రార్ధించండి అని ఒకరి కొకరు 'ఫ్యాషను'గా చెప్పుకొనుట అత్యంత బాధాకరమని దేవుని మనసెరిగిన క్రైస్తవ పెద్దలెందరో అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లో గల అవేదనే నేను మీకీ శీర్షిక వ్రాయుటకు అవకాశం కల్పించింది. ప్రార్ధించండి! అని ఇకపై ఎవరూ ఎదో మామూలుగా అనరాదని వారభిప్రాయ పడుతున్నారు. నాకైతే వారి మాటల్లో నిజం కనబడుతోంది. మీకెలా అన్పిస్తుందో మాకు వ్రాయండి. అనేకుల అభిప్రాయాలు మరెందరో ప్రభువునెరుగుటకు మేలు చేస్తాయని మానమ్మకం. మన కోరేవి దేవుని దృష్టిలో గొప్పవిగా కనబడాలి. దైవోద్దేశాన్ని నెరవేర్చునవై ఉండాలి. మన ఉద్దేశాలను నేరవేర్చుకొనుటకు కోరేకోర్కెలు దేవుడెప్పటికి తీరుస్తాడో చెప్పలేం. ఆయన చిత్తప్రకారం మనమేది అడిగినా అది వెంటనే నెరవేరుస్తాడు. ఆయనకు మనం పిల్లలం. పిల్లలకోర్కే తీర్చుట తండ్రికిష్టమే. కాబట్టి మనకోరే కోరిక వల్ల వచ్చినవేవైనా మనల్ని దువునికి దూరం చేస్తాయెమోనని జాగ్రత్తగా చూచుకోవాలి. దేవునిని ఆయనందింపజేసే విధంగాను దేవుని పనులు నెరవేర్చుటకు ఉపయోగకమైన విధంగాను ఉన్నవాటికి కోరితే ఇచ్చే దేవునినే మనం కలిగి ఉన్నాము. అయినను మనలో కొందరు ఎన్నాళ్ళనుండి ప్రార్ధిస్తూ అడుగుతున్ననూ పొందని వారుగానే కనబడుతారు. ఇంకొందరు గొప్పగా ప్రార్ధిస్తామని చెప్తుంటారు. ప్రార్ధనకే అధిక సమయం వెచ్చిస్తామని చెప్పువారును గలరు. వాని వారి ప్రార్ధనలకు జవాబులేదంటుంటారు. అంటే వారికోర్కెకలు తీరుట లేదని గ్రహించవచ్చు ఎందుకిలా జరుగుతుందని వారికై వారు గ్రహించుకోవాలి.

# క్రీస్తు విరోధులు వీరుకారా?

▫ ఒకనాడు అనామకులు ▫ నేడు కోటీశ్వర్లు ▫ సేవకు సహకరించరు ▫ చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటి ▫ ఉద్యోగ, వ్యాపారాల వల్ల వచ్చింది కాదీసొమ్ము ▫ ఆయాచింతంగా విదేశీయుల్చిన 'దానం' ▫ వారిచ్చింది క్రీస్తు పరిచర్యకొరకు ▫ వీరికివీరి పిల్లల పిల్లలవరకు తరగని ఆస్తులుగా అవిమారినవైనం ▫ చలువరాతి మేడలు, ఏ.సి.రూములు, విలాసవంతమైన కార్లు వీరిసొంతం ▫ ఎండాలకాలంలో (ఎండవేడిమికి తాళలేక?) విదేశీపర్యటనలు ▫ ఎవరికైనా సహకరిస్తే ఆయాచితంగా ప్రభువు తన పని చేస్తారని నమ్మి ఇచ్చి ధనం తరిగిపోతుందని వీరిభయం.

**ఆంధ్రా అంతటా విశ్వాసులేమి, చిరు కాపర్లేమి అనుకునే పై మాటలకు**

**సంపూర్ణ వివరణలు రాబోవు సంచికల్లో.....**

# పాస్టర్ ముసుగులో మోసగాడు



ప్రక్క ఫోటోలోనున్న వ్యక్తి, బి.సుదర్శనరాజు అను పేరున పరిచయం చేసుకుంటాడు. నమ్మిన వారిని మోసం చేస్తూ దొంగతనాలు చేస్తూ బ్రతుకుతుంటాడని తెలుస్తోంది. అదే విధంగా మాకు పరిచయమయ్యాడు. మా చందారసీదు పుస్తకం పట్టుకెళ్ళాడు. అనేక చోట్ల తిరుగుతూ 'క్రైస్తవనాడు' రిపోర్టర్‌నని, కొన్నిచోట్ల ఎడిటర్ కనకరాజు నేనేనని నమ్మబలుకుతున్నట్లు వినికిడి. ఇటువంటి మోసగాళ్ళను ఉపేక్షిస్తే ప్రభువునామానికి నిందలు వస్తాయని తలచి ఇతనిగూర్చి విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళాం. ఇతగాడు ఎక్కడ కనబడినా పట్టుకొని దగ్గరలోనున్న పోలీసుస్టేషనుకు అప్పగించాలని తెలియజేస్తున్నాం లేక మాకు ఫోన్ చేసి తెలిపినా చాలు. ఇతగాడికి క్రైస్తవవాడుకు ఎట్టి విధమైన సంబంధంలేదని ఇందుమూలముగా తెలుపుతున్నాం. అప్రమత్తం చేయుటకే ఈ ప్రకటన జారీచేయడమైనది.ఇతగాడు కనబడితే వెంటనే ఫోన్ చేయగలరు -ఎడిటర్

# తెలుసుకుందాం!

### ✶ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

❖ మహావిశ్వం అంతటిని "కాస్మోస్" అని పిలుస్తారు.

❖ పాలపుంతలో 24 నక్షత్ర మండలాలున్నాయి. ఈ అసంఖ్యాక నక్షత్రాలలో మన సూర్యుడు ఒకడు.

❖ నక్షత్రాల చుట్టూ తిరుగుతూ, తమలో తాము తారిగే వాటిని గ్రహాలు అంటారు.

❖ సూర్యుని చుట్టూ భూమి 365 రోజుల, 5గంటల, 48 నిమిషాల, 45.51 సెకనుల కాలంలో తిరుగుతుంది.

❖ వెలుతురు సెకన్‌కి 186 వేల మైళ్ల వేగంతో ($3\times10^{10}$ సెం.మీ/ సె.) ఒక ఏడాదిపాటు చేసే ప్రయాణం ఎంతదూరం ఉంటుందో, అన్ని మైళ్ల దూరాన్ని ఒక కాంతి సంవత్సరం అంటారు

## ప్రపంచం

❖ ప్రపంచంలో అతి పెద్ద చర్చ్ వాటికన్ సిటీలోని బసాలికా చర్చ్.

❖ ప్రపంచంలో అతి పెద్ద దేశం రష్యా.

❖ ఆసియా ఖండం వైశాల్యం 1,70,00,000 చ॥మై॥ అన్ని ఖండాలకన్న పెద్దది.

❖ ఆఫ్రికా ఖండం వైశాల్యం 1,17,00,000 చ॥మై॥.

❖ ఉత్తర అమెరికా వైశాల్యం 94,00,000 చ॥మై॥.

❖ దక్షిణ అమెరికా వైశాల్యం 69,00,000 చ॥మై॥.

❖ ఐరోపా వైశాల్యం 40,63,000 చ॥మై॥.

❖ ఆస్ట్రేలియా వైశాల్యం 29,66,000 చ॥మై॥.

❖ అంటార్కిటికా వైశాల్యం 51,00,000 చ॥మై॥.

## చరిత్ర

❖ క్రీస్తు పూర్వం 4,00,000–2,00,000 ప్రాచీన రాతియుగం గా పిలుస్తారు

❖ క్రీ.పూ. 2500–1550 మొహంజదారో, హరప్పా నాగరికత.

❖ క్రీ.పూ. 566 గౌతమబుద్ధుని జననము

❖ క్రీ.పూ. 522–486 డెరయస్ పాలన (భారతదేశంలో ఒక రాజ్యాన్ని పాలించిన విదేశీయుడు)

❖ క్రీ.పూ. 486 బుద్ధుని నిర్యాణము.

❖ క్రీ.పూ. 327–326 భారతదేశంపై అలెగ్జాండర్ దండయాత్ర, తక్షశిల విశ్వవిద్యాలయ స్థాపన.

## జి.కె.

❖ ఆంధ్రప్రదేశ్ వైశాల్యం 2,76,854 చ.కి.మీ. (భారతదేశ వైశాల్యంలో 8.4శాతం.

❖ ఆంధ్రప్రదేశ్ తీరరేఖ పొడవు 972 కి.మీ. భారతదేశంలో ఇది రెండవ స్థానం.ప్రధమస్థానం గుజరాత్ 1086 కి.మీ. భారతదేశ తీరరేఖ పొడవు 6100 కి.మీ.

❖ తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం 'మహేంద్రగిరి'

❖ ఆంధ్రరాష్ట్ర చిహ్నం పూర్ణకుంభం, వృక్షం– వేపచెట్టు, పక్షి –పాలపిట్ట, జంతువు–కృష్ణ జింక

❖ ఆంధ్రరాష్ట్రంలో ప్రవహించు నదుల సంఖ్య –38, పెద్దనదులు 1.గోదావరి, 2. కృష్ణ, 3.పెన్నా.

శుభాకాంక్షలు

మా పాస్టర్ గండి సామ్యూల్‌జాన్, మేరీగ్రేస్ దంపతుల ద్వితీయ పుత్రులైన

గండి స్టీఫెన్‌బాబు గార్కి

50వ జన్మదిన శుభాకాంక్షలు.




ప్రభువునందు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి. ప్రభువసేలో బలపడుతూ అనేక కార్యాలు చేయాలని అభిలషిస్తున్నాం.

– ఎడిటర్ క్రైస్తవనాడు మేనేజ్‌మెంట్ & స్టాఫ్.

FREE BIBLE BOOKS

WRITE / SMS TODAY

S.VIJAYA PRAKASH

58-11-18, Sanjeevayya Nagar

Rajahmundry-533105.

Phone: 0883-2463541

Cell : 9346952065

# ZION MINISTERIAL INSTITUTE

**VISION AND PURPOSE**

The vision and purpose of ZMI is to impart to its students the Life-transforming truths of the Word of God, for when we know the truth, the truth will make us free (John 8:32)

*ACADEMIC PROGRESS*

Zion Ministerial Institute offers Three Theological Programs

- Certificate of theology
- Diploma of Theology
- Bachelor of theology

ZION MINISTERIAL INSTITUTE

ZMI is accredited with the American Accrediting Association of theological Institutions, and works with cooperation with several Organizations, Schools, and Churches around the World.We currently have affiliated Schools almost in every continent of the World. We are constantly expanding as the Lord continues to enlarge the borders of zion. Now another addition in visakhapatnam, Andhara Pradesh, S.India in Association with christ's church

REGISTERING WITH ZMI TODAY WILL GET YOU......

On your way to receiving a first class, Christian education!

Involved in a state-of-the-art Education Program that will satisfy your Hunger and thirst for God's Word and allow you to study and prepare for excellency in Effectual Christian Service!

Enrolled in a progra m that will impart the truths of the Holy Scriptures to you through the courses that are anointed, Bible based, and Life Changing!

***Register Today!***

To obtain Prospectus and Application or for more information, please contact:

ZION MINISTERIAL INSTITUTE
NEW COVENANT KEEPERS
Christ's church
50-50-36 T.P.T Colony
VISAKHAPATNAM-530013
A.P., INDIA
Phone: 0891-553219

RISE TO THE NEW HEIGHTS THROUGH..

ZION

ZION MINISTERIAL INSTITUTE
VISAKHAPATNAM, INDIA

"And Ye Shall Know The Truth, And The Truth Shall Make You Free"

ప్రార్థనా యోధులు సంప్రదించండి

**WANTED**
**PRAYER WARRIORS & CO-ORDINATORS**
(Bro's & Sisters)
For OUR PRAYER TOWER

CONTACT
SNEHA MEMORIAL MINISTRIES
HIG-57, VIKAS NAGAR, B.C.ROAD, GAJUWAKA VISAKHAPATNAM.
PH: 0891-2516091

ప్రార్థనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి


# వీల్ చెయిర్స్‌తో వికలాంగులకు ఆదరణ


✶ మనము మేలుచేయుట యందు విసుకక యుందము.

28 ఏప్రిల్, గాజువాక: అప్పిక ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ ఛెయిర్స్ పంపిణీ చేసారు. ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ & ఇండిపెండెంట్ చర్చెస్ అసోసియేషన్, విశాఖ వారు ప్రతినెలా ఇలాంటి కార్యక్రమాలు జరిపే రీతిగానే స్పందిస్తున్నారు. కార్యక్రమాలు జరపాలని ఒక కార్యక్రమంలో చెప్పి నెల కాకుండానే జరుపుతు మిగిలిన వారికి మార్గదర్శకులవుతున్నారని అప్పికాను గూర్చి చెప్పుకుంటున్నారు. వారికా సహకారం అందిస్తున్న వారు, మరియు దాన్ని నిలబెట్టుకొనుటకు అహర్నిసలు పాటుపడుతున్న అప్పికా కార్యదర్శి అద్దేపల్లి రవిబాబు,ప్రెసిడెంట్‌ధనరాజు ఎంతైనా అభినందనీయులు. కార్యదర్శి పాస్టర్ అద్దేపల్లి రవిబాబు అందర్నీ కులుపుకొని వెళ్ళుటలోను అందరితోను సఖ్యతగా ఉండుటలోను విజ్ఞత కనబరుపస్తారనే సాక్ష్యం బలంగా విన్పడుతోంది. ఆయన చేస్తున్న కార్యలకు వెన్నెముఖగా విజన్ నేటివ్స్ ఫౌండర్ & ప్రెసిడెంట్ సి.హెచ్. అర్జునరావు ఉండనే ఉన్నారు. నేటి కార్యక్రమానికి సి.హెచ్. అర్జునరావు వాక్యోపదేశకులుగా ఆహ్వానించబడ్డారు. వాక్యోపదేశం చేస్తూ..... ఇక్కడున్న వారందరూ



ప్రసంగిస్తున్న సిహెచ్. అర్జునరావు

తమకున్నంతలో ఇతరులకు సహకరించవచ్చని తెలిపారు. ఎవరో వస్తారు ఏదో ఇస్తారని ఎదురు చూస్తూ కూర్చుంటే ప్రయోజనమేమీ లేదన్నారు. ఎవరైనా వస్తే, ఇస్తే మంచిదే. అప్పుడు మరెక్కువ చేయుటకు అవకాశముంటుందని చెప్పారు. మనం చేసే పనులు ఎవరి మెప్పుకోసమో చేయరాదు. ప్రతి పనిని ప్రభువు చూస్తుంటారని తెలుసుకోవాలని చెప్పారు. ప్రభువు ఎదుట మనల్ని నిలబెట్టేవి మన పనులేనని తెలిపారు. సహాయం చేస్తున్న వారిని గూర్చి మిగిలిన వారు ఇతనికెక్కడనుండి వస్తుంది అని ఆలోచన చేయరాదని హితవు పలికారు. మనమందరం ఉన్నంతలోనే సేవలుచెయ్యాలి. మీరు ఎవరో వస్తారు, ఏదో ఇస్తారు, అప్పుడు చేద్దామన్న ఆలోచనలు ప్రక్కన పెట్టండన్నారు. ఆయనను గూర్చి చూచుచున్న దేవుడని బైబిల్లో వ్రాయబడింది. కాబట్టి మనం ఏపని చేసినా ప్రభువు చూస్తున్నారనే భావన కల్గిఉండాలి. ఆ విధంగా మనం చేతనైనంతలో అక్కర గలవారికి సహాయం చేస్తుంటే దేశంలో పేదల్ని లేకుండా దేవుడు చేస్తారు. మనం చేసింది మనం మర్చిపోవచ్చు గాని ప్రభువు గుర్తుచేస్తారనే విషయం మత్తయి సువార్త 25 అధ్యాయంలో మనం చూస్తూన్నామని గుర్తు చేసారు. తన ప్రసంగంలో ఆ లేఖనభాగాల్ని వివరించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ లేళ్ళ కొటేశ్వరరావు హాజరై బలపర్చారు. గాజువాకలో క్రైస్తవుల కొరకు ఇవ్వబడిన బరియల్ గ్రౌండ్‌కు ప్రభుత్వసహకారంతో ప్రతేకంగా కాంపౌండ్ వాల్ కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు నిర్మించారనిచెప్తున్నారు. మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారమెప్పుడు ఉంటుందని కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భరోసా ఇచ్చి కూడిన వారందరని సంతోషింపజేసారు. అప్పికా కార్యదర్శి అద్దేపల్లి రవిబాబు మాట్లాడుతూ ప్రజోపయోగమైన కార్యాలు ఎల్లప్పుడు చేయాలనే ఉంటుంది, కాని అర్థిక లోటువల్ల జరిగించలేకపోతున్నామని వాపోయారు. మాకెన్నో విధాల ఆదుకొంటూ మా సంస్థకు వెన్నెముఖగా సి.హెచ్. అర్జునరావు ఉండి నడిపిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం చేయుటకు కూడా సంకల్పించినప్పుడు తమ వద్ద కేవలం 120 రూపాయలే ఉన్నాయన్నారు. అయితే దేవుని మహాకృప వలన వికలాంగులకు వీల్‌ఛెయిర్స్ ఇచ్చుట సాధ్యపడిందన్నారు. వీల్‌ఛెయిర్స్‌ను కేరళ రాష్ట్రానికి చెందిన 'సత్యం' మినిస్ట్రీ వారు ఇచ్చారని చెప్పారు. టచ్చింగ్ హార్ట్ మినిస్ట్రీ మరియు సువార్త గాయకులైన ఇమ్మానుయేలు మనో 'సత్యం' సంస్థ వారితో సంప్రదించి వీల్‌ఛెయిర్స్ విశాఖవచ్చుటకు కారకులని తెలుస్తోంది. అద్దేపల్లి రవిబాబు ఆధ్వర్యంలో అప్పికా వారు రాబోవు దినాల్లో మరెన్నో కార్యక్రమాలుచెయ్యాలని కూడిన వారెందరో భావించారు. అందర్ని కలుపుకుపోవడంలో పాస్టర్ మరియు అప్పికా కార్యదర్శి అద్దేపల్లి రవిబాబుది అందెవేసిన చేయని జరుగుతున్న మరియు జరుపబోతున్న కార్యక్రమాలు చెప్తాయనే సాక్ష్యం బహుబలంగా విన్పడుతోంది. గాస్పల్ సింగర్ ఇమ్మానుమేలు మనో మట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం జరుపుటకు తన్నెంచుకున్నందుకు ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపారు. గాజువాక పరిసర ప్రాంతీయులకే కాక అనేక ప్రాంతాల నుండి వీల్‌ఛెయిర్స్ అక్కరగలవారిని గుర్తించి పంపిణీచేసారు. కార్యక్రమంలో పాల్గొన్న స్టీల్ ప్లాంట్ ఎస్.ఎం.ఎస్ వర్క్స్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు ఎస్ వెంకటేశ్వర్లు అప్పికా సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. గ్రేస్ హెల్ప్‌లైన్ మిషన్ ఫౌండర్ & డైరెక్టర్ అబ్దుల్ జోసఫ్ కూడా నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆయన ముందుంటారని ఆయన్నెరిగినవారు చెప్తుంటారు. ఆ విధంగానే ఆనాటి కార్యక్రమానికి కూడా తనవంతు సహాయం అందిచారని కార్యదర్శి ఎ.రవిబాబు బ్రదర్ అబ్దుల్ జోసఫ్‌ను గూర్చి చెప్పారు. అప్పికా వారెన్నో ప్రణాళికలతొ ఉన్నారు. రాబోవు రోజుల్లో అవన్నీ నెవరేరులాగున ప్రార్థించాల్సిన అవుసరత క్రైస్తవులందరికిని ఉందని గుర్తెరిగి ప్రార్థించాలని విన్నవిస్తున్నారు.



లబ్దిదారులతో...

**లోకోక్తి**

❁ ఒక మంచి మనిషి జీవితంలోని ఉత్తమమైన పార్శ్వం ఏదంటే.... అతడు ప్రదర్శించిన దయ, ప్రేమ గురించి అతి తక్కువగా తలుచుకున్న సమయమే - విలియం వర్డ్స్‌వర్త్

కొన్ని రెగ్యులర్ శీర్షికలు తదుపరి సంచికల్లో ప్రచురిస్తాం గమనించగలరు


బ్రదర్ జోసఫ్ అబ్దుల్, ఫౌండర్ & డైరెక్టర్ గ్రేస్ హెల్ప్‌లైన్ మిషన్ ఆధ్వర్యంలో

**సువార్తకూటములు-2008**

గాజువాక, సుందరయ్య కోలని మే 3,4,5 తేదీల్లో

గజపతినగరం, శ్రీరంగరాజపురం మే 6,7,8 తేదీల్లో

నర్సీపట్నం, సిహెచ్ ఎర్రవరం (కె.డి.పెటరోడ్) మే 19,20,21 తేదిల్లో

మానవజాతికి సంబంధమైన ప్రతి సమస్యకుపరిష్కారమైనది

**సర్వజనులకు రక్షకుని ప్రార్థన శిబిరము**

గాజువాక, హై స్కూల్ రోడ్, బొమ్మన బ్రదర్స్ ఎదురుగా

ప్రార్థనావుసరతలకు సంప్రదించండి:

ప్రతి రోజు ఉ॥ 8 గం॥నుండి సా॥8 గం॥ వరకు

ప్రార్థనావుసరతల కొరకు సంప్రదించండి : 0891-6457686, 6460584

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

ప్రశ్న : మీరు గర్వించేది ఎందులో?

**జవాబు :** నేనైనా మీరైనా మనకుటుంబాలను క్రీస్తు రక్తంద్వారా తనలో ఐక్యపరచుకోవాలనుకుంటున్న దేవునిని బట్టి గర్వించాలి.

ప్రశ్న : మీరు ఏ విషయాన్ని గొప్పగా చెప్తారు?

**జవాబు:** మమ్ము రక్షించి నా ద్వారానే కాకుండా మా పిల్లల ద్వారా కూడా యేసుక్రీస్తుని, బైబిలుని గూర్చి వ్రాయిస్తూ, ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లోకి ప్రవాహంలా మా రచనలను ప్రవహింపజేస్తున్న దేవుని కృపను గూర్చి గొప్పగా ఎవరికైనా చెబుతుంటాను.

ప్రశ్న : సేవలో ఇట్టి భారం మీకేనా? లేక మీ కుటంబానికి కూడా ఉందా?

**జవాబు:** తండ్రి ఏమిచేయుటచూచునో కుమారుడు అదే చేయునని వాక్యం చెబుతుంది. అందువల్ల దేవుని గూర్చి మా కుటుంబమంతా సంతోషంగా పనిచేస్తుంటాం. అదే మమల్ని మీ ఎదుటకు తీసుకొచ్చిందని నమ్ముతున్నాం. ఇది గొప్ప ధన్యతని మేము ఎల్లప్పుడు ప్రభువును స్తుతిస్తుంటాం. మీరు కూడా ప్రభువుకై మాత్రమే పనిచేయండి! గుర్తింపు దానంతటదేవస్తుంది!!ఇది నిజం!!!

ప్రశ్న: మీ గురించి మీరు వ్రాసిన వ్రాతల వలన కొంత గ్రహించగలమనిపిస్తుంది. కాని మీరు చెప్తేనే బాగుంటుందని మా నమ్మిక. మీకిష్టమైతే మీగురించి చెప్పగలరు.

**జవాబు :** క్రీ.శ. 2004 నుండి కరపత్రాలను వ్రాయుట నేర్పిన యేసుక్రీస్తు కీ.శ. 2006 కే క్రైస్తవనాడుకు నన్ను ఎడిటర్‌ను చేశారు. క్రీ.శ. 2004 నుండే అనేక ధుర్బోధకుల్ని లేఖనాల ప్రకారం ప్రశ్నించి నోర్మూయించేవాడిని. వాక్యం సరిగా గ్రహించి బోధించమనే వాడిని. మన ఇష్టం ప్రకారం చెప్పుటకు బైబిలు మన తండ్రులు వ్రాసిందికాదు. పరిశుద్ధాత్మ ఆధ్వర్యంలో వ్రాయబడింది. దేవుడు తనకిష్టమైన లేఖకుల్ని ఎంచుకునివ్రాయించారు. అందువల్ల బైబిల్లో దైవోద్దేశం సంపూర్ణంగా ఉంటుంది. అది గ్రహించిబోధించాలి అని చెప్పి సరిచేసేవాడిని. అదేవరవడి క్రైస్తవనాడులో కూడా మీకు కన్పడుతుంది. ఏదేమైనా క్రీస్తులో మనందరం మహిమపర్చబడాలి. అదే నా కోరిక. మీ కోరికా అట్టిదేకావాలని ఆశిస్తున్నాను.

ప్రశ్న: దేవునిని ఎరుగక ముందు మీరెలాంటివారు? కొంత వివరణ ఇవ్వగలరా?

**జవాబు :** ఎవడైనా క్రీస్తునందున్న యెడల నూతన సృష్టిపాతవి గతించెను. ఇదిగో కొత్తవాయెను. అని లేఖనం చెబుతుంది. అందును బట్టి నన్నెరిగిన వారెందరో పాతవాసనలేవీ ఇప్పుడు నాలో కనబడుటలేదని ఇదెలా సాధ్యమైందని ప్రశ్నిస్తుంటారు. వారికి నేనిచ్చే జవాబే పైవాక్యం. క్రీస్తులో ప్రతిక్షణం, ప్రతిదినం, మార్పు చెందుతున్నానా లేదా అని నన్ను నేనే సరిచూసుకుంటూ లేఖనవెలుగులో సరిచేసుకుంటుంటాను. అందుకు నిదర్శనంగా... ఒకప్పుడు నేనేమిటి అని గాక ఇప్పుడు నేనేమిటో చూడండని చెబుతుంటాను. ఇటువంటి బ్రతుకే నాకడముట్టుకు ఉండాలని దేవుని వేడుతుంటాను. అందువలన క్రైస్తవులైన వారందరూ తమ బ్రతుకుల్లో క్రీస్తుపూర్వంలో ఉన్నవి క్రీస్తుశకంలో కనబర్చరాదని వాటిని విడిచిపెట్టాలని కోరుకోవాలి. అప్పుడు ఆయనే మన బ్రతుకుల్ని అంతము వరకు సరిచేయును. క్రైస్తవనాడుకొరకు ప్రార్థించుడి.

ప్రశ్న: టి.విలో ప్రతివారు ఎంతో కష్టంతో చేస్తున్నామని చెబుతుంటారు. అందువలన డబ్బు పంపమంటారు. ఎందుకు అలా చెయ్యాలి? మరికొందరైతే ప్రోగ్రాంను బీదవారే స్పాన్సర్ చేసారని ఆశీర్వదించబడ్డారని, నిరుద్యోగి స్పాన్సర్ చేసారనిఅందువల్ల ఉద్యోగం వచ్చిందని నమ్మబలుకుతున్నారు. నమ్మవచ్చా?

**జవాబు:** ఎవరెంత కష్టపడి చేసినా మనందరి ఆధ్యాత్మిక మేలుకోసమే. తద్వారా దేవుని మహిమపరచుటకే. ఇక బీదవాడు ప్రోగ్రాం స్పాన్సర్ చేయుట ఒట్టి మాటలే. ప్రోగ్రాంకు వేలల్లో డబ్బుకావాలి. అంతడబ్బు ఇవ్వగలిగిన వానిని బీదవానిగా జమకట్టలేము. ఇక కేవలం అలా చేయుటవల్ల వారందరు ఆశీర్వదింపబడ్డారని చెప్పుట అవివేకంగాను అది వారి వ్యాపార ధోరణిని కనబర్చుతుందని అనేక మంది విశ్వాసులు అభిప్రాయపడుతున్నారు.అట్టి ప్రకటనలు చేయువారు విశ్వాసుల్లో అమాయకులను బుట్టలో వేసుకొనుటకు ప్రయత్నించువారేనని కూడా చర్చించుకొంటున్నారు. కాబట్టి మీకై మీరు విజ్ఞత కలిగి ఆలోచించుకోండి. లేఖనాలను ఎరుగుతుంటే సమస్తం మీకే దేవుని ఆత్మద్వారా తెలుయుటకు అవకాశముంది.బైబిలును ఎరుగుటకు లేఖనాలను పరిశోధించండి. అందుకు సహాయకరమైన వాటన్నిటిని చదువుతూ, చూస్తూ లేఖనాలతో సరిపోల్చుతూ.... యధార్థం గ్రహించండి.

## సంపూర్ణ వివరాలు రాబోవు సంచికల్లో

క్రైస్తవులు ఇతరుల గ్రంధాలను, వాటియందున్న వాటిని క్రీస్తుకు సారూప్యంగా భావించవచ్చా? భావించి భోదించవచ్చా? భోదించువారుంటే వారు మత కల్లోలాను సృష్టించువారని మిగిలిన వారు తలంచవచ్చా? ఇతరుల గ్రంధాలను గూర్చి విమర్శించుటైనా, వాటిని బైబిలుతో సరిపోల్చుటైనా అన్యాయం కాదా? అలా పోల్చువారు మతసామరస్యానికి, ప్రేమే ఆయుధంగా కలిగిన క్రైస్తవానికి ముప్పు తెచ్చువారుకారా? మెదలగు అనేక ప్రశ్నలకు సంచలనాత్మక సమాధానాలు, ఆధ్యాత్మిక సంచలనాలకు మారుపేరైనా మీ క్రైస్తవనాడులో త్వరలో వస్తాయి ప్రార్థించండి! మీ సందేహాలను కూడా సంధించండి. తగు సమాధానం పొందండి.

**చదవండి! చదివించడి!!**

**ఆధ్యాత్మింకగా "బైబిలు" ద్వారా "క్రీస్తులో" బలపడండి. దైవాశీర్వాదాలు పొందండి.**

## మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-30 - ఎడిటర్

## పరలోకపు పేరడీ కథలు

ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు.వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్దేశ్యమై ఉన్నది.

✶ మార్గము విడిచినవానికి కఠినశిక్ష కలుగును. గద్దింపును ద్వేషించువారు మరణము నొందుదురు

అది పరలోకం. తండ్రియైన దేవునిచే మనకోసం కలుగజేయ బడింది. దేవుని అభీష్టాన్ని నెరవేర్చుటకు ఆయన చెంతనుండి ఆయన చిత్తానుసారంగా ఒక ఆత్మ శరీరాన్ని ధరించుటకు భూలోకానికి బయలు దేరుతుంది. ఆయాత్మ భూమిపై జన్మించుటకు నిర్దేశించబడిన పట్టణం పేరే... "మహా విశాలపట్నం". (మరికొన్ని పట్నాలను గురించి ముందుముందు తెలుసుకుంటారు.) ఆ మహా విశాలపట్నంలో దైవసేవకుల ముసుగులో గొర్రె చర్మాలను ధరించుకున్న తోడేళ్ళు కొన్ని చేరాయి? వాటి బారిన పడి నశించరాదని ముందుజాగ్రత్తగా ఆ ఆత్మకు తండ్రియైన దేవుడు చెబుతున్నవే పరలోకపు పేరడీ కథలు. దైవసేవాముసుగులో ఉన్న? తోడేళ్ళను గూర్చియు వాటి ధర్మవిరోధ సంబంధమైన క్రియలను గూర్చియు లేఖనాల వెలుగులో మీరూహించని సంగతులెన్నో.....ప్రభువునందు మరింత బలపడుటకు.

**చదవండి! చదివించండి!! ఆశ్చర్యచకితులు కండి!!!**

## ముక్కలైన అనకాపల్లి యు.పి.ఎఫ్.

❑ ఏకాకియైన మాజీ అధ్యక్షులు సి.హెచ్. సోలోమోన్‌రాజు ❑ తమదే అసలైన యు.పి.ఎఫ్.

1995 లో స్థాపించినప్పటిలా ఇప్పటి ఫెలోషిప్ తొలినాటి వైభవంతో సాగవచ్చుని క్రొత్తగా ఏర్పడిన కార్యవర్గంపై అనేకులు తమ అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. మాజీ ప్రెసిడెంట్ ఫెలోషిప్‌ను పట్టించుకోక విశాఖలోనున్న ఫౌండర్ ఇంటిచుట్టూ ప్రదక్షిణలు చేయుటకే అధిక సమయం వెచ్చించుటవల్లె ఫెలోషిప్ ముక్కలైందని తెలుస్తోంది. ఫెలోషిప్‌ను నడిపించాల్సిన వారెవరైనా 'సొంతలాభాలకై' వెంపర్లాడితే ఇదే గతిపడుతుందని అనకాపల్లిలో బహిరంగచర్చలే సాగుతున్నాయి. తమదే అసలైన యు.పి.ఎఫ్. అని క్రొత్త కార్యవర్గం చెబుతుందని వినికిడి. మరిన్ని సంపూర్ణ సమగ్ర వివరాలు రాబోవు సంచికల్లో వస్తాయి. ఈ విషయమై రాబోవు దినాల్లో ఏం జరుగనుందో చూడల్సిందే!

**✶ సీయోను పగవారందరు సిగ్గుపడి వెనుకకు త్రిప్పబడుదురు గాక.**

రోటరీ నేత్ర సహకారంతో ప్రతినెలా రూరల్ ప్రాంతాల్లో ఉచిత నేత్ర వైద్యశిబిరాలు జరుపుతున్న

బ్రదర్ తాజుద్దీన్ మసీహ
(మసీహమినిస్ట్రీస్)

సంపూర్ణ వివరాలు తదుపరి సంచికల్లో...



బ్రదర్ తాజుద్దీన్ మసీహ

## ప్రతినెలా క్రమంగా జరిగే గాజువాక పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్




10ఏప్రిల్, గాజువాక : ఎస్. ఎస్. రాజు మరియు వారి కుమారులైన రవికుమార్ అధ్వర్యంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా జరిగే ఫెలోషిప్ మిగిలిన వారెందరినో ఆలోచింపజేయాలి. ప్రతినెలా ప్రముఖులైన వారిని కూటమికి తీసుకొచ్చి కూడిన కాపర్లందరని బలపరుస్తుంటారు. ఎస్.ఎస్. రాజు ఆ ఒరవడిలోనే ఈ సారి విశాఖ ఎం.వి.పి. కాలనీకి చెందిన ఎం.రామ్మోహనరావును ముఖ్యఅతిధిగా, ప్రసంగీకునిగా ఆహ్వానించారు.ఎం. రామ్మోహనరావు స్థానికంగా ఉన్న మరియు స్థానికేతరులైన కాపర్లెందర్నో బలపరుస్తుంటారని తెలుస్తోంది. తనకున్న దర్శనం ప్రకారం ఆయన 10 చర్చిలు నిర్మించాలనుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని నిర్మించి ప్రతిష్టించారని తెలుస్తోంది. కొన్ని నిర్మాణంలో ఉన్నాయని చెప్తున్నారు. నాడు ఆయన తన వాగ్దాటితో కాపర్లను బలపర్చారు. వారికి ఎంతో ఆదరణ కల్గించే విధంగా ప్రసంగించారు. వారిని తన మాటలతో హెచ్చరిస్తూ బలపర్చారు. తనను ఏ స్థితిలోనుండి ప్రభువు లెపారో చెప్తూ ఆదరణ కల్గించారు. ప్రభువు తన యెడల చేసిన కార్యాలయందు కృతజ్ఞత కల్గి ఉంటానన్నారు. అందరూ అలాగే ఉండాలని చెప్పారు. అప్పుడే ప్రభువుకు మహిమని చెప్పారు. ఆలాగున మనం జీవిస్తే మనం కూడా ఘనపర్చబడతామని తెలియజేసారు. ఫెలోషిప్ ఉపాధ్యక్షులు బ్రదర్ తాజుద్దీన్ మసీహ ఫెలోషిప్‌ను క్రమంగా నడుపుటకు తనవంతు సహకారం అందిస్తారని కూడిన కాపర్లు చెప్తున్నారు.

క్రైస్తవనాడుకు చందాలు కట్టినవారు తగురీశీదు పొందండి. ఏజంటుని ఐడెంటిటీ కార్డు చూపమనండి. మోసం జరగకుండుటకై వెంటనే ఫోన్ చేసి నమోదు చేసుకోండి .

ఫోన్ చెయాల్సిన నెంబర్లు : 9346960601,9393121588, 9849134647,

క్రైస్తవనాడులో వచ్చు అడ్వర్టైజ్‌మెంట్లకు స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించి తెలుసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్నక్లెయిములతో ఈ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మీ చందాలు పంపి సహకరించండి

RNI APTEL/2006/17980



నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచినయెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచెదను. 2దిన. 7:14

# ప్రపంచ ప్రార్థన దినం

ఇంచుమించు 250 దేశాలలో 650 కోట్ల ప్రజల మీదకు పాపము, రోగము, మరణము, శాపము తద్వారా దేవుని ఉగ్రత క్రుమ్మరింపబడుచున్నది. మన దేశంలో కని, విని ఎరుగని రీతిలో వ్యభిచారము, లంచగొండితనము, యేసుక్రీస్తుని ఎరుగకపోవుట, హత్యలు, అవినీతి, మాదకద్రవ్యముల వాడకం పెరిగిపోవుచున్నవి. ప్రకృతి వినాశనములు, యుద్ధములు, ఉగ్రవాదం విపరీతంగా పెరిగి పోవుచున్నవి. భారతదేశంలో "ఎయిడ్స్" (AIDS) వ్యాధిగ్రస్తులు ప్రపంచ దేశాలన్నిటికంటే ఎక్కువమంది ఉన్నారు. అన్ని రాష్ట్రాలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ మంది ఉన్నారని అంచనా.


ఇట్టి పరిస్థితుల్లో దేశ, రాష్ట్ర మరిముఖ్యంగా విశాఖపట్టణం క్షేమము కొరకు ఎంతైనా ప్రార్థించ వలసియున్నది. కావున 11 మే 2008 తేదీన విశాఖపట్టణం, ఆర్.కె. బీచ్ నందు సా॥ 5 నుండి 9 గం.ల వరకు జరుగు ప్రపంచ ప్రార్థన దినం కూడికకు క్రైస్తవులందరూ శాఖా బేధము లేకుండా గొప్ప ప్రార్థనా యాగం చేయుటకు ఆహ్వానించుచున్నాము. బాధ్యత కలిగిన భారత పౌరులుగా దేశసౌభాగ్యం కొరకు ఐక్యతతో ప్రార్థించునప్పుడు ప్రభువు గొప్ప కార్యములు చేయును.

**ఆదివారం 11 మే, 2008**
**సా॥ 5.00 గంటలకు**
**ఆర్.కె. బీచ్, విశాఖపట్నం**

గమనిక : మధురవాడ, ఆరిలోవ, గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక, స్టీల్‌ప్లాంట్‌లలో కూడా ఇదే దినము, ఇదే సమయంలో ప్రపంచ ప్రార్థన దిన కూడికలు ఏర్పాటుచేయబడినవి.

సిద్ధపడండి! ఇతరులకు తెలియజేయండి!! పాల్గొనండి!!! మోకరించి అందరం కలిసి ప్రార్థనలో పోరాడుదాం.

చైర్మన్: రైట్ రెవ. డా. కె. ఆర్. సింగ్
వైస్ - చైర్మన్: బిషప్ వి.జి. దేవ దాస్
వైస్ - చైర్మన్: పాస్టర్ ఎ.జె. ఆనంద్‌కుమార్
చీఫ్ కో-ఆర్డినేటర్: రెవ. డా. ఎన్. కృపారావు
స్టేట్ కో-ఆర్డినేటర్: రెవ. డా. యం.ఎ. పాల్ - నేషనల్ కో-ఆర్డినేటర్: బ్రదర్ జె. వరదరాజ్
వివరములకు: రెవ. డా. ఎన్. కృపారావు - 9866339998, పాస్టర్ ఎ.జె. ఆనందకుమార్ - 9848196186




ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# ముత్యాల సరాలు మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. కొందరు ఆ సిద్ధాంతాలను ఆధారం చేసుకుని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. మనకు నచ్చనివాడైతే చాలు వాడిమీద తప్పుమోపాలంటే మత సిద్ధాంతాలను అడుపెట్టుకుని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలాన సిద్ధాంతాలకు అర్థం పర్థం లేని అపార్థాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. ఆదివారం ఏ పనులూ చేయకూడదు అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక ఆదివారం రోజు యేసు సమాజమందిరంలో బోధిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అను మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు ఆదివారం రోజున ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నారు. ఆ చేయి పడిపోయిన వాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏవి చెయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా?అని అన్నారు. యేసు వాళ్ళవైపు ఒక సారి చూసి, ఆ చేయి పడిపోయినవాడితో 'నీ చేయి చాపు' అని అన్నారు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయిపూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది ఆదివారం పనిచేయకూడదన్న సిద్ధాంతాన్ని తుంగలో తొక్కుతున్నాడు. గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టారు.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్ళు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకం వుంది. అందులో ఆయనను వెంబడించిన వారు చేసిన వ్యాఖ్యానాలు అంగీకరించిన వారు చేసిన విమర్శలు ఉన్నాయి. **546** పేజీల పుస్తం కావలసినవారు పోస్టుకార్డు మీదే వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార,*
*విశాఖపట్నం-13*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ప్రార్థించండి — అంశాలు

1) క్రైస్తవనాడు ప్రత్యేక కార్యాలయం కొరకు, కంప్యూటర్స్, ప్రింటర్స్‌కొరకు ఆంధ్రాఅంతటా ప్రతీజిల్లాలోను ఉప కార్యాలయాల స్థాపనకొరకు
2) ఆశీర్వాదం మాసపత్రిక ఆవిష్కరణకొరకు.

# ADMISSIONS OPEN

## NEW HORIZON PUBLIC SCHOOL

(ENGLISH MEDIUM)

**L.K.G. TO X th**

SANJEEV COLONY, VIKAS NAGAR, B.C. ROAD,
GAJUWAKA,VISAKHA -26

A SCHOOL OF REPUTE WITH
GOOD DISCIPLINE, PROMOTING MORAL
AND OVER ALL DEVELOPMENT OF THE CHILD

CONTACT : **Smt. VIJAYA CHITRANJAN**

TEL: 0891-2516904, 9883380547

**WANTED** Efficient speaking English TEACHERS for all Subjects



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*